# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.07.11.2024.

**చైన్ స్నాచింగ్ కేసులలో నిందితుడు అరెస్ట్**

ఎన్.టి.ఆర్ జిల్లా నందు జరుగుతున్నదొంగతనాలు లను నివారించడంలో ప్రత్యేక దృష్టి సారించి నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని పోలిస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.,గారి ఆదేశాల మేరకు క్రైమ్ డీసీపీ శ్రీ కే.తిరుమలేశ్వర రెడ్డి గారు ఐ.పి.ఎస్.,, క్రైమ్ ఏడీసీపీ శ్రీ ఎం.రాజారావు గారి పర్యవేక్షణలో సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్లు మరియు వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది. 28.10.2024 న సాయంత్రం 05.00 సమయం లో విజయవాడ వెటర్నరీ కాలనిలో మహిళ నడుచుకుంటూ వెళుతున్న సమయంలో ఒక వ్యక్తి ఎదురు నుండి యాక్సిస్ బండిపై వచ్చి ఆమె మెడలోని బంగారు చైన్ లాక్కొని వెళ్లిపోయినట్లు ఇచ్చిన ఫిర్యాదు పై మాచవరం పోలీస్ వారు కేసు Cr.No.398/2024 U/s 304 (2) BNS of మాచవరం PS గా నమోదు చేయడం జరిగింది.

ధర్యాప్తులో భాగంగా సిసిఎస్ మరియు లా &ఆర్డర్ బృందానికి రాబడిన సమాచారం మేరకు మరియు సాంకేతిక ఆధారాల నేపథ్యంలో ది 07-11-2024 తేదీన మధ్యాహ్నం సమయంలో ఏలూరు రోడ్డులోని ఎస్. ఆర్. ఆర్. కళాశాల సమేపంలో అనుమానంగా తిరుగుతున్న వ్యక్తిని సి.సి.ఎస్. సెంట్రల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్.వి.వి. లక్ష్మీనారాయణ గారు వారి సిబ్బంది తో మరియు మాచవరం సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకొని విచారించగా విజయవాడ సనత్ నగర్ ఏరియాకు చెందిన లంకాడి వెంకటేష్ (26 సం.), ఇతను కార్ డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు, ఇతనికి సరైన సంపాదన, డబ్బులు లేక ఎలాగైనా సులువుగా మార్గం లో డబ్బు సంపాదించాలని అనుకోని ఒంటరి వృద్దులను మరియు మహిళను గమనించి వారి మేడలోని బంగారు ఆభరణాలను లాక్కొని వెళ్ళిపోయి అమ్ముకొని జల్సాలు చేద్దాము అనుకున్నాడు.

అనుకున్నదే తడవుగా ది. 28.10.2024 న ఉదయం సమయంలో పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలువగట్టు శ్రీ కృష్ణా టెంపుల్ సమీపంలో ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న వృద్ధురాలి మెడలోని చైన్ ను లాక్కొని వెళ్ళిపోయాడు.

అనంతరం అదేరోజు సాయంత్రం 05.00 సమయం లో విజయవాడ వెటర్నరీ కాలానిలో మహిళ నడుచుకుంటూ వెళుతున్న సమయంలో ఒక వ్యక్తి ఎదురు నుండి యాక్సిస్ బండిపై వచ్చి ఆమె మెడలోని బంగారు చైన్ లాక్కొని వెళ్ళిపోయాడు.

సి. సి. ఎస్. బృందనికి మరియు మాచవరం లా అండ్ ఆర్డర్ వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు ఏలూరు రోడ్డులోని ఎస్. ఆర్. ఆర్. కళాశాల సమీపంలో అదుపులోనికి తీసుకుని విచారించి నిందితుడు వద్ద నుండి సుమారు 3.70 లక్షల విలువైన (62 గ్రాముల) రెండు బంగారపు చైన్లను మరియు స్నాచింగ్ లకు ఉపయోగించిన యాక్సిస్ బైకులను స్వాదినం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

**@@@**